తేదీ: సెప్టెంబర్ 22, 2017

**<u>దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్,</u>**

**<u>- జరిమానా విధింపు</u>**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47 (A)(1)(b) (సెక్షన్ 46(4) తో కలిపి), క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్‌పై ₹ **5.00** లక్షలు (కేవలం ఐదు లక్షల రూపాయిలు) నగదు జరిమానా విధించినది. డైరెక్టర్లకు, వారి బంధువులకు ఋణాలు / బయానాలు జారీచేయడంలో, రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాలు మరియు మార్గదర్శకాలు ఉల్లంఘించినందున, ఈ జరిమానా విధించబడింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షో కాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చి, దానిపై మౌఖిక వినతులుకూడా చేసినది. ఈ విషయంలో నిజానిజాలు మరియు బ్యాంక్ సమర్పించిన జవాబు పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/814**